

## సీతారామ అనుగ్రహం తో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి - ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లి, ఏప్రిల్ 29, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి రామాలయం వద్ద 27 అడుగుల ఏకశిల శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం గ్రామ ప్రజలచే విగ్రహమూర్తులకు క్షీరాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 440 ఏళ్ల చరిత్ర గల ఈ కూకట్ పల్లి రామాలయం వద్ద శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపనతో కూకట్ పల్లి దేదీప్యమానంగా వెలుగుతోందని, గ్రామస్తులు సహకారంతో ఈ కూకట్ పల్లి రామాలయాన్ని పునర్నిర్మించుకుని ఆ సీతారామ చంద్రులు ఆశీస్సులు పొందామని, ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పల్లెలు పాడిపంటలతో కళకళలాడుతూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవాలయము చైర్మన్ ఎన్ శ్రీనివాస్ రావు (చిన్న తులసి) నియోజక వర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, పగుడలా శిరీష బాబురావు, మహేశ్వరీ శ్రీహరి, మాజీ ఛైర్మన్ లు, నాయకులూ మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగణనలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనండి..

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**
**జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్..**

పటాన్ చేరు ఏప్రిల్ 29 (ప్రజా కలం) ప్రతినిధి పటాన్చెరు జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పటాన్చెరులోని





తన నివాసంలో స్వీయ జన గణనను ప్రారంభించారు. తనతో పాటు తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి జనగణన ఎంతో కీలకమని.. ఖచ్చితమైన వివరాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం సమర్ధవంతమైన సంక్షేమ పథకాలు రూపొందించడంలో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించడం ద్వారా జనగణన ప్రక్రియ మరింత సులభతరమైందన్నారు. ప్రజలు యాప్ ద్వారా స్వీయ జనగణన సైతం చేసుకోవచ్చని తెలిపారు. అధికారులు ఇళ్లకు వచ్చిన సమయంలో పూర్తి వివరాలు అందించాలని.. ఎటువంటి గోప్యతకు చోటు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా బడుగు బలహీన వర్గాల జీవన స్థాయి ప్రమాణాలు, వెనుకబాటుతనం, విద్య స్థాయి, తదితర అంశాల పైన స్పష్టమైన సమాచారం లభిస్తుందన్నారు. ప్రజలు అందించే ప్రతి సమాచారం పూర్తి భద్రతతో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఏ ఆర్ ఓ అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు: మంత్రి పొన్నం ప్రభాకర్.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 29.: అక్కన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో వేసవిలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసి జూన్ 2లోపు గృహ ప్రవేశాలు జరిపించాలని తెలిపారు. ప్రారంభం కాని ఇళ్లకు నోటీసులు ఇచ్చి రద్దు చేయాలని ఆదేశించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలని, డ్రాప్ఔట్ లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో లక్షా 25 వేల మొక్కలు నాటే లక్ష్యంతో వనమహోత్సవం నిర్వహించాలని పేర్కొన్నారు.




## బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తాం: గజం శ్రీనివాస్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశం మేరకు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బంగారపు నర్సయ్య గౌడ్ మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు చక్రపాణి గౌడ్ సూచన మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులుగా గజం శ్రీనివాస్ నేతని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గం సమావేశమై సన్మానించుకొని, పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బీసీలకు జరుగుతున్న అనేక రకాల అన్యాయాలను ప్రస్తావిస్తూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో పోటీచేసి బీసీల యొక్క రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచాలని శీనన్న నాయకత్వంలో కార్యవర్గం మొత్తం ప్రమాణం చేశారు. 60 శాతం ఉన్న బీసీల ఓట్లను ఏకం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం తన వంతు నిరంతరం కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ గ్లోబల్ ఇంచార్జ్ లింగాల గంగాధర్, మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు పటేల్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి వెలుముల నాగదేవి, చల్ల సాయికుమార్, కార్మిక శాఖ అధ్యక్షులు, కార్మిక శాఖ కార్యదర్శి శివకృష్ణ, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, కొటారి శ్రీనివాస్, నిజాంపేట్ నాయకులు నరసింహ యాదవ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఎమ్ఎన్ఆర్ కళాశాలలో మహిళల భద్రత పై అవగాహన సదస్సు.

**-ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీసు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, చైల్డ్ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో యం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో మహిళల భద్రత, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ.**

**-ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్ పాల్గొన్నారు.**

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 29( ప్రజా కలం): ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం సంగారెడ్డి యం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో జిల్లా పోలీసు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, చైల్డ్ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో మహిళల భద్రత, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. బాధిత మహిళలకు సఖీ కేంద్రం, భరోసా కేంద్రాలు అండగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యాసంస్థలు, పని ప్రదేశాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 1930, 1098 లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656772 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మౌనం వీడి నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే సమస్యలకు న్యాయం జరిగి, ఇతరులకు అలాంటి ఘటనలు జరగకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. పోక్సో కేసులను తీవ్రంగా పరిగణిస్తూ నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయబడుతున్నాయని తెలిపారు. పోక్సో చట్టం సెక్షన్ 19 ప్రకారం, కేసుకు సంబంధించిన సమాచారాన్ని అందించని వారు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, విద్యావంతులే ఎక్కువగా ఈ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. అత్యాశకు లోనై సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దని సూచించారు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో గుర్తు తెలియని నంబర్ల నుండి కాల్స్ చేసి పోలీసులమని బెదిరిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనే పద్ధతి లేదని, ఏ పోలీసు అధికారులు వీడియో కాల్స్ ద్వారా విచారణ చేయరని స్పష్టం చేశారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని, వెంటనే 1930 కు కాల్ చేయడం లేదా ఎన్సీ ఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.



మాదక ద్రవ్యాల దుర్వినియోగం సమాజానికి, ముఖ్యంగా యువతకు అత్యంత ప్రమాదకరమని తెలిపారు. మొదట సరదాగా ప్రారంభించిన ఈ అలవాటు క్రమంగా వ్యసనంగా మారి, యువత తమ జీవితంపై పట్టు కోల్పోయే పరిస్థితి వస్తుందని చెప్పారు. చదువు, కుటుంబ బాధ్యతలు, భవిష్యత్ లక్ష్యాలను విస్మరించి మత్తులో కాలం గడుపుతున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలకు సంభందించిన సమాచారం ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా జిల్లా ఎస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. యువత అనవసర అలవాట్లకు దూరంగా ఉండి, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.


ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అధికారి లలిత కుమారి, సిడబ్ల్యుసి సభ్యుడు వెంకటేశం, డిప్యూటీ డీఎం హెచ్ఓ నాగనిర్మల, కళాశాల ప్రిన్సిపల్ డా. శ్యామ్ కుమార్, చైల్డ్‌లైన్ ప్రతినిధి రత్నం, డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్లు నాగేశ్వర్ రావు, క్రాంతి కుమార్, రవి, షీ టీమ్ ఎస్ఐ పూలభాయ్, సిబ్బంది, భరోసా సిబ్బంది పాల్గొని మహిళల భద్రత, బాలల రక్షణపై అవగాహన కల్పించారు.

## గోవుల సంరక్షణలో ఇబ్బంది పడొద్దు

**- ఎసిపి శ్రీనివాస్ కుమార్ - గోసంరక్షణ సభ్యులతో శాంతి సమావేశం**

పటాన్ చేరు ఏప్రిల్ 29 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్ చేరు గోసంరక్షణలో గోరక్ష దళ సభ్యులు ఇబ్బందులు పడుద్దని రామచంద్రాపురం ఎసిపి శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం పోలీస్ స్టేషన్ లో గోరక్ష దళ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా గోవులను తరలిస్తే అలాంటి వారి గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో గోరక్ష సభ్యులు చట్టాన్ని చేతుల్లో తీసుకొని డ్రైవర్ల పై దాడులు చేస్తున్నారని తెలిపారు. అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గోవుల సంరక్షణ కోసం గ్రామస్థాయి లో పశు పోషకులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గోవంశ సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టాలకు అనుగుణంగా గోరక్షణ చేయాలన్నారు. గోరక్షణ చేసే వారికి గుర్తింపు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశం లో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు




సుకుదేవ్ జోషి, పటాన్చెరు, రామచంద్రాపురం, అమీన్పూర్, బొల్లారం, చందానగర్ ఇన్స్పెక్టర్లు వినాయక్ రెడ్డి, జగన్నాథ్, నరేష్, రవీందర్ రెడ్డి, విజయ్ ఎస్ ఐ లు విజయ్ కుమార్, రామాంజనేయులు, గోరక్ష దళ సభ్యులు పాల్గొన్నారు.



## ఫ్లెమింగ్ లేబరేటరీస్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల ఆధ్వర్యంలో ఐఎన్టియుసి జెండా ఆవిష్కరణ

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఫ్లెమింగ్ లేబరేటరీస్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల ఆధ్వర్యంలో ఐఎన్టియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కార్మిక సంఘం అధ్యక్షులు కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. బుధవారం గుమ్మడిదల మండలంలోని ఫ్లెమింగ్ లేబరేటరీస్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన ఐఎన్టీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికుల హక్కుల కోసం యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే వారికి శ్రమకు తగిన వేతనం అందించే విధంగా కృషి చేస్తానన్నారు. నూతన వేతన సవరణ కొరకు కంపెనీ యజమాన్యంతో మాట్లాడతానని కంపెనీ కార్మికులకు రావలసిన బోనస్ మరియు ఇతర బకాయిలను కంపెనీ యజమాన్యంతో మాట్లాడి ఇప్పిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తాను అండగా ఉంటానని కార్మికులకు భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కంపెనీ యజమాన్యంతో సైతం మాట్లాడి కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కంపెనీ యాజమాన్యాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఫ్లెమింగ్ లేబరేటరీస్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ ఎస్వి సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోశాధికారి లక్ష్మణ్, మైసయ్య, వెంకన్న, రాము, నరసయ్య మరియు సంఘం సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.




## బౌరంపేట్ స్నేక్ పార్క్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వేణుమాధవ రావు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ లోని స్నేక్ పార్క్ స్థలాన్ని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వేణు మాధవరావు గురువారం పరిశీలించారు. ఇటీవల బౌరంపేట్ బీఆర్ఎస్ నాయకులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరుతున్న సిఫారసు చేసిన లేఖను వారికి అందించారు, అదేవిధంగా ఎమ్మెల్సీ ఫోన్లో ఫారెస్ట్ అధికారితో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా గురువారం సాయంత్రం ప్రాంతాన్ని పరిశీలించి త్వరలోనే చర్యలు తీసుకొని వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

పటాన్ చేరు ఏప్రిల్ 29 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని బుధవారం సాయంత్రం జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పరామర్శించారు .ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని వారు ఆక్షాక్షించారు.



# యూనిక్ హై స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో మరోసారి ప్రభంజనం



| 592/600 | 589/600 | 588/600 | 588/600 | 588/600 |
|---|---|---|---|---|
| HT No: 2621140624 | HT No: 2621140510 | HT No: 2621140048 | HT No: 2621140004 | HT No: 2621140702 |
| NAGAM POOJA SREE | MACHARLA LAKSHMI VENKATA SAI | KILAPARTHI DEVI PRIYA | KOLLEPARA SAI PRANATHI | MERUGA VARSHINI |

హైదరాబాద్ (సూర్యనగర్, కుత్బుల్లాపూర్) ఏప్రిల్ 29 (ప్రజా కలం ప్రతినిధి) యూనిక్ హై స్కూల్ పదవ తరగతి 2026 ఫలితాల్లో మరోసారి అద్భుత ప్రదర్శన కనబరిచింది. మొత్తం 146 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం.





ఈ ఫలితాల్లో మొదటి స్థానం ఎన్. పూజశ్రీ 592/600 మార్కులతో సాధించింది.
రెండో స్థానం ఎం. లక్ష్మీ వెంకట సాయి 589 మార్కులతో నిలిచింది.
మూడో స్థానాన్ని కే. దేవి ప్రియా, కే. సాయి ప్రణతి, ఎం. వర్షిణి తలా 588 మార్కులతో సాధించారు.
మొత్తం విద్యార్థుల్లో 114 మంది 500కి పైగా మార్కులు సాధించగా, 49 మంది 550 నుంచి 580 మార్కుల మధ్య రాణించారు. ఇంకా 47 మంది 500 నుంచి 550 మార్కుల మధ్య మంచి ఫలితాలు సాధించారు. విద్యార్థుల ఈ అద్భుత విజయంపై స్కూల్ కారస్పాండెంట్ పీ. శివయ్య, ప్రిన్సిపాల్ ఎం. నాగభూషణం అభినందనలు తెలిపారు. విద్యార్థుల కష్టపాటు, ఉపాధ్యాయుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు.



# పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

## -టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 29( ప్రజా కలం):

సదాశివపేట మండలంలోని కోల్కూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ముబారక్పూర్ స్వరూప ప్రభు ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం టీజీఐఐసీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే, తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ముబారక్పూర్ స్వరూప సొంత ఇల్లును కట్టుకుంటామని తాము కలలో కూడా ఊహించలేకపోయామని, తమ ఆనంద భాష్పాల ద్వారా నిర్మల జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, సర్పంచులు మాచిరెడ్డిపల్లి మోహన్ గౌడ్, కంబాలపల్లి సర్పంచ్ ఇందూరిబాబు, నిజాంపూర్ సర్పంచ్ సత్యనారాయణ, కోల్కూర్ నాయకులు మాణిక్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ధనరాజ్, వార్డు సభ్యులు సాబీర్, సందీప్, రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్




ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)పది ఫలితాల్లో వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం వెలువడిన 10వ తరగతి ఫలితాలు 2025--26 కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా సత్తా చాటారు.

ఈసందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పియమైన తల్లిదండ్రులకు, ఈసంవత్సరంలో మా విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినట్లు గర్వంగా తెలిపారు. ఇది వారి కృషి, మీ నిరంతర సహకారం ఫలితం ప్రతిభావంతులైన విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు.

(1)యాషి పాండే -- H NO 2621138163 (588), (2)చి.హెచ్ నిఖిల్ కుమార్ --H.NO 2621138283 (585)
(3)ఆర్.వెంకట్ కుమార్ --H.NO 2621137951 (575), (4)నందిని సింగ్ -- H.NO 2621138810(573)
(5)డి.సాయి రుషిత్ రెడ్డి --H.NO 2621137997 (565) ప్రత్యేక విజయాలు: 35 మంది విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులు: 77
– ఉత్తీర్ణులైన వారు: 77
– ఫలితం: 100% ఉత్తీర్ణత
ఈవిజయానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు మీలాంటి సహకార తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
మన పిల్లల భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి మనం కలిసి ముందుకు సాగుదాం నిర్వహణ & సిబ్బంది వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ అభినందనలు తెలిపారు.













RISHIKA JASPER MUPPIDI
H.NO. 2621132765 (585)




LIPSIKA KANNA
H.NO. 2621132823 (584)




PATHAKOTA SAI SATHWIKA
H.NO. 2621133699 (583)

# టివిఆర్ విద్యార్థులు ఫలితాలను సాధించి విజయకేతనం

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో టివిఆర్ మోడల్ హైస్కూల్ అద్భుతమైన ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేసింది. టివిఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ 2025 --26 విద్యా సంవత్సరం యొక్క పదవ తరగతి విద్యార్థులు 141మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులో 580 నుండి 585 వరకు 5 మంది, 570 నుండి 579 వరకు 8 మంది విద్యార్థిని విద్యార్థులు పాఠశాల టాపర్స్ గా నిలిచారు. 550 నుండి 578 వరకు 25 విద్యార్థులు, మార్కులు, 500 నుండి 555 వరకు 48 మంది సాధించగా 341 నుండి 449 వరకు 35 మంది మార్కులు సాధించారని ప్రిన్సిపల్ జయరాజ్ తెలిపారు. మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు మేనేజింగ్ డైరెక్టర్ T.వంశీకృష్ణరెడ్డి అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను TVR గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ T కోటిరెడ్డి, కరస్పాండెంట్ T.అరుణ కుమారి, అకాడమిక్ డైరెక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి, దీప్తిరెడ్డిలు అభినందించారు.




ANUSHKA KUMARI
H.NO. 2621132769 (582)




CHINTHALAPUDI AISHWARYA
H.NO. 2621133469 (580)

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com